# పెండింగ్ ఫీజు రీయంబర్స్ మెంట్స్ స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి




**సిరిసిల్ల జులై 5 నవభూమి బ్యూరో** రాజన్న సిరిసిల్ల: తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేళ్ల నుండి పెండింగ్ ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్స్,స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా లో జరిగింది. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులు, ప్రైవేటు యాజమాన్యాలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఏదుర్కోంటున్నారు. వడ్డీలు తెచ్చి మేం విద్యాసంస్థలను నడపలేము అని పరీక్షలు బాయ్ కాట్ చేశారు. ఇంకోపక్క విద్యార్థులు నుండి పెండింగ్ ఫీజులను బలవంతపు వసూళ్లు చేస్తున్నారు. అయినా ప్రభుత్వం స్పందించడం లేదు. కాంగ్రెస్ గత పాలకుల నిర్లక్ష్యంను విమర్శించి వారు అధికారంలోకి వస్తే ఫీజు రీయంబర్స్ మెంట్స్ పథకం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుని వచ్చిందని ఈ పథకాన్ని మరింత పటిష్టమైన పథకంగా రూపోందించి బకాయిలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బకాయిలు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో 13లక్షల మంది విద్యార్థులు బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు పై చదువులకు వెళ్ళాలంటే సర్టిఫికేట్స్ కోసం కాలేజీలు చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కోన్ని కళాశాలలు కూడా ముక్కు పిండి మరి వసూళ్లు చేస్తున్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజు బకాయిలు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది, ప్రభుత్వం స్పందించి ఫీజులను విడుదల చేయాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్, జిల్లా గర్ల్స్ కన్వీనర్ సంజన, జిల్లా కమిటీ సభ్యులు కదారీ శివ, నాయకులు జశ్వంత్, సుశాంత్, మహేష్, సంతోష్, దినకర్ తదితరులు పాల్గొన్నారు.

## కోర్టులను తనిఖీ చేసిన జిల్లా జడ్జి నాగరాజు





**మిర్యాలగూడ నవభూమి, జూలై 5:-** నల్లగొండ జిల్లా ప్రిన్సిపల్ జడ్జి నాగరాజు శనివారం మిర్యాలగూడ పట్టణంలోని కోర్టులను శనివారం తనిఖీ చేశారు. తొలి సారి మిర్యాలగూడకు వచ్చిన ఆయనకు ఐదో అదనపు జిల్లా జడ్జి జి.వేణు, సీనియర్ సివిల్ జడ్జి సుజయ్ కుమార్, జూనియర్ సివిల్ జడ్జి పవన్ కుమార్, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ తేజ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేతి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఎ.భూపతిరెడ్డి, కోశాధికారి సాయికుమార్ లు మొక్క అందించి స్వాగతం పలికారు. సముదాయంలోని ఐదో అదనపు జిల్లా కోర్టు, సబ్ కోర్టు, జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, రెండో, మూడో జూనియర్ సివిల్ జడ్జి, స్పెషల్ కోర్టులలో సెక్షన్లను, రికార్డులను, అదేవిధంగా న్యాయమూర్తుల నివాస గృహాలను పరిశీలించారు. కోర్టుల్లో పెండింగ్ కేసులను పరిష్కరించాలని కోరారు. కోర్టులో పెండెన్సీ తగ్గించాలనీ ఆయన కోరారు. బార్ అసోసియేషన్ లో న్యాయవాదులతో జరిగిన సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేతి సత్యనారాయణ మాట్లాడుతూ కోర్టు ఆవరణలో మహిళా శక్తి క్యాంటీన్, జీరాక్స్ సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు కరణం లింగయ్య, శ్రీనివాస్, బాలు, నాయుడు,ఎల్లయ్య, ప్రసాద్, ఎండి.ఇబ్రాహీం ఉన్నారు.

## చివరి శ్వాస వరకు కార్మికులు, పేదల కోసం పనిచేసిన మొహమ్మద్ బిన్ సయీద్

**మిర్యాలగూడ నవభూమి జూలై 5:-** చివరి శ్వాస వరకు కార్మికులు, పేదల కోసం మొహమ్మద్ బీన్ సయీద్ పనిచేశారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అన్నారు. శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో సిపిఎం, సిఐటియు జిల్లా నాయకులు మహమ్మద్ బిన్ సయీద్ ఐదవ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుడిగా పనిచేసిన మహమ్మద్ బిన్ సయీద్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అనేక రాజీలేని పోరాటాలు చేశారని, కార్మిక నాయకులుగా ఎదిగారని చెప్పారు. నిత్యం కార్మికుల సంక్షేమం వారి హక్కుల సాధన కోసం వారి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. కార్మికులను పేద ప్రజలను అంటిపెట్టుకొని వారి అభ్యున్నతి కోసం పాటుపడాలని తెలిపారు. ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఆయన మరణంతో కార్మిక లోకానికి తీరని లోటు జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. మహమ్మద్ బిన్ సయీద్ చూపిన ఉద్యమ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ప్రజా ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి రవినాయక్ టూ టౌన్ కార్యదర్శి భావండ్ల పాండు, సిపిఎం జిల్లా నాయకులు రెమీడాల పరశురాములు, హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, కోడిరెక్క మల్లయ్య, బిఎం.నాయుడు, దేవయ్య, పాదూరి గోవర్ధన, వాడపల్లి రమేష్, గుణగంటి రామచంద్ర, మాధవరెడ్డి, మంద రాజు, ఉన్నాం వెంకటేశ్వర్లు, అరుణ, పులమ్మా, నజీర్, గోవర్ధనరెడ్డి, భాష పాల్గొన్నారు.

## చిమ్మని చీకట్లో రాయపర్తి బస్టాండ్

### సమయం ఏడుదాటితే ప్రయాణం ఇబ్బందే

### జాతీయ రహదారిపై వెలగని లైట్లు

**రాయపర్తి 5 (నవభూమి):** రాయపర్తి మండలం బస్టాండ్ చుట్టుప్రక్కల ఖమ్మం జాతీయ రహదారి పై వెలుగని వీధి లైట్లు సమయం 7 దాటితే చిమ్మని చీకటి కమ్ముకపోయిన రోడ్లు బస్టాండ్లో ప్రయాణికులు బస్సు కోసం ఎదురుచూడడంలో లైట్లు లేక ఇబ్బందికి గురవుతున్నారు. గ్రామస్తులు ఏడు దాటితే రోడ్డుమీదికి వచ్చి సామాగ్రి కొనడానికి మరి ప్రయాణం చేయడానికి భయపడుతున్నారు ప్రమాదాలు ఎక్కడ జరుగుతాయని ఇబ్బంది పడుతున్నారు. .కావున సంబంధిత అధికారులు బస్టాండ్ ఎదురుగా లైట్లు అమర్చాలని ఖమ్మం జాతీయ రహదారిపై లైట్లు అమర్చాలని ప్రజలు కోరుకుంటున్నారు.








## పెబ్బేరు మున్సిపల్ స్టాఫ్ సానిటేషన్ కార్మికులకు

# ఉచిత హెల్త్ క్యాంప్ వైద్య శిబిరం

◆ శ్రీ సరోజినీ హాస్పిటల్ యజమాని డా.భరత్ కుమార్ రెడ్డి





**వనపర్తి-నవభూమి:** పెబ్బేరు పట్టణ కేంద్రంలో నిర్వహించిన ఉచిత హెల్త్ క్యాంప్. తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారం చేపట్టిన 100 రోజుల కార్యక్రమలలో భాగంగా పెబ్బేరు మున్సిపాలిటీలోని శ్రీ సరోజినీ హాస్పిటల్ వారు మున్సిపల్ స్టాఫ్ అందరికీ ఉచిత హెల్త్ క్యాంప్'ని నిర్వచించడం జరిగినది. పట్టణ పరిశుభ్రతలో సానిటేషన్ చాలా ముఖ్యమని అలాగే సానిటేషన్ కార్మికుల ఆరోగ్యం కూడా చాలా ముఖ్యం అన్ని ఉచిత వైద్య శిబిరాన్ని మున్సిపల్ కార్మికులు, స్టాఫ్ అందరూ కూడా సద్వినియోగపరుచుకోవాలని పిలుపునిచ్చారు సరోజినీ హాస్పిటల్ యజమాన్యం. కార్యక్రమానికి సహకరించిన హాస్పిటల్ యాజమాన్యానికి మున్సిపల్ కమిషనర్ ఖాజా అరీఫుద్దీన్ కృతజ్ఞలు తెలియజేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ని సన్మానించి. డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ హాస్పిటల్ ప్రారంభించినప్పటి నుండి మున్సిపల్ సిబ్బంది సహకారం మరవలేనిదని, అందుకు ఎంతో కొంత ఉపయోగపడలని ఇట్టి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమలో క్యాంప్ లో ఈసీజీ, 2డి ఈసిహెచ్ఒ, ఆర్బిఎస్ (సుగర్ టెస్ట్), బీపీ, సీబీపీ (కంప్లీట్ బ్లడ్ ప్రొఫైల్) వంటి టెస్టలు చేసినట్లుగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉమేష్ నాయక్ (జనరల్ ఫిజిషియన్) డాక్టర్ అనిరుధ్ (కార్డిలజీ), మున్సిపల్ మేనేజర్ గణేష్ బాబు, జూనియర్ అసిస్టెంట్'లు, వార్డ్ ఆఫీసర్'లు, మున్సిపల్ సిబ్బంది, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా ఐదో మహాసభలను

# విజయవంతం చేయాలి

◆ మండల కేంద్రంలో గోడ పత్రికల ఆవిష్కరణ
◆ కాటారంలోని పలు సమస్యలను పరిష్కరించాలి
◆ సిపిఐ భూపాలపల్లి జిల్లా కార్యవర్గ సభ్యుడు క్యాతరాజు సతీష్




**కాటారం,జూలై 5 నవభూమి ప్రతినిధి:**భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఐదవ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కాటారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో సిపిఐ నాయకులు వాల్ పోస్టర్లను (గోడ పత్రికలు) ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సబ్యులు క్యాతరాజు సతీష్ మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ 99 వసంతాలను పూర్తి చేసుకున్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా మహాసభలను ఈ నెల 13,14 వ తేదీలలో రేగొండ ఎస్ ఎల్ ఎన్ గార్డెన్ లో నిర్వహించడం జరుగుతుందని తెలిపాడు. ఈ జిల్లా మహాసభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాస్ రావు లు ముఖ్య అతిథిలు గా హాజరవు తున్నారని అన్నాడు. మహాసభలో జిల్లా సమగ్ర అభివృద్ధికై చర్చించి భవిష్యత్ కార్యక్రమం రూపొందించుకోవడం జరుగుతుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పైన పెద్ద ఎత్తున చర్చ జరిపి తీర్మానాలు ప్రవేశపెట్టి ఆందోళన పోరాటాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. కాటారం మండల అభివృద్ధి నీ పాలకులు పూర్తిగా విస్మరించడం జరిగిందన్నారు. కాటారం మండల కేంద్రంలో సమస్యల పరిష్కారం కోసం ఈ మహాసభల్లో తీర్మానాన్ని ప్రవేశ పెట్టి కాటారం మండల సమగ్ర అభివృద్ధి కోసం ఒక ప్రణాళిక రూపకల్పన చేసుకొని సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఈ మహాసభ ఉపయోగ పడు తుందన్నారు. సిపిఐ ఐదవ జిల్లా మహాసభలను ప్రజలు, మేధావులు,కార్మికులు,యువకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సోతుకు ప్రవీణ్,సిపిఐ మండల కార్యదర్శి చిట్యాల ప్రవీణ్,సిపిఐ జిల్లా సమితి సభ్యులు వేముల శ్రీకాంత్,నేరెళ్ల జోసెఫ్ తోపాటు సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# సాయిబాబా కాలనీలో సీసీ రోడ్ల భూమిపూజ

◆ ఆరో వార్డులో అభివృద్ధి పనులకు శ్రీకారం
◆ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి:** షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డులో గల సాయిబాబా కాలనీలో శనివారం ఉదయం రూ. కోట్లల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన షాద్‌నగర్ శాసనసభ్యులు శ్రీ వీర్లపల్లి శంకర్ భూమిపూజ నిర్వహించి, అనంతరం కాలనీవాసులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-% "ప్రజల అవసరాలు గుర్తించి, వాడివాడలా అభివృద్ధి పనులు కొనసాగిస్తాం. ఎక్కడ అవసరం ఉంటే అక్కడ అభివృద్ధి పనులు చేపడతాం. ఎలాంటి అపోహలకు తావు లేకుండా, వాస్తవ ప్రాతిపదికన అభివృద్ధే మా ధ్యేయం. రాజకీయాలకోసం కాదు, ప్రజల శ్రేయస్సుకోసం అభివృద్ధిని కొనసాగిస్తాం," అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని 6వ వార్డు ఇంచార్జ్ విజయ్ కుమార్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ లతాశ్రీ శ్రీశైలం గౌడ్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో అగ్గనూరు విశ్వం, మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొంకల్ల చెన్నయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చందు తిరుపతిరెడ్డి, 22వ వార్డు మాజీ కౌన్సిలర్ సరితా యాదగిరి యాదవ్, డైరెక్టర్ కరుణాకర్, పంచ రాములు, కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మంగ శంకర్, జనరల్ సెక్రటరీ బి. శ్రీనివాసులు, ట్రెజరర్ కే. శ్రీశైలం, గౌరవాధ్యక్షులు ఆంజనేయులు, సమన్వయకర్త డా. కొమ్ము వెంకన్న బాబు, బ్యాంకు వెంకటయ్య, అడ్వకేట్ చంద్రయ్య, అమర్నాథ్ రెడ్డి, భాను శర్మ, గుంటి రమేష్, రాజేష్, రాజు, విశ్రాంత ఉపాధ్యాయులు మందారం నరసింహులు, టీచర్లు క్రాంతి కుమార్, నర్సింలు, యూత్ కాంగ్రెస్ నాయకుడు కిరణ్ నాయక్, శివ (ఎస్పీ), రాజేష్, శ్రీరాములు, రామకృష్ణ, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. కాలనీ పెద్దలు, మహిళలు, యువత పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతంగా జరిపారు.

# ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెంచాలి

**యాదగిరిగుట్ట నవభూమి:-** ఆస్పత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించి ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం కలిగించాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో ల్యాబ్, ఫార్మసీ, ఎమర్జెన్సీ రిజిస్టర్ తనిఖీచేసి ఎంతమంది సిబ్బంది హాజరయ్యారని హాజరు పట్టికను పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది ఆస్పత్రికి ప్రతిరోజు వస్తున్నారా? లేదా ? అని ఆరాతీశారు. ప్రతీఒక్కరు సమయ పాలన పాటించాలని, లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఓపీ రిజిస్టర్ పరిశీలించి ప్రతిరోజు ఆసుపత్రికి ఎంతమంది రోగులు వస్తున్నారని సిబ్బందిని అడిగితెలుసుకున్నారు. ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని ఫార్మసీలో మందుల కొరత లేకుండా చూడాలని, అవసరమైన మందులు నిల్వ ఉంచాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ల్యాబ్ టెక్నీషియన్ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఆస్పత్రికి గైర్హాజరు కావడంతో షోకాజ్ నోటీస్ ఇచ్చారు. మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి భువనగిరి (కలెక్టరేట్): మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని ముందుకెళితే లక్ష్యం సాధించడం సులభమవుతుందని కలెక్టర్ ఎం.హనుమంత రావు అన్నారు. కలెక్టరేట్‌లో ఉమ్మడి ఏపీ మాజీ సీఎం రోశయ్య జయంతి, దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమాధికారి యాదయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్ పాల్గొన్నారు. నాణ్యమైన భోజనం అందించాలి భువనగిరి రూరల్: ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన చదువుతోపాటు నాణ్యమైన భోజనం అందించాలని కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు. భువనగిరి మండలంలోని అనంతారం శివారులోగల మహాత్మాజ్యోతిబా పూలే రెసిడెన్షియల్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్, డిగ్రీ హాస్టల్, మైనార్టీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన ఆహారాన్ని అందజేయాలన్నారు. ఆయనవెంట అధికారులు ఉన్నారు.



## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### ఐద్వా నేతలు




**మిర్యాలగూడ నవభూమి, జూలై 5:-** అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రభుత్వాసుపత్రిలో ఒక్కరోజు సర్వేలో కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఐద్వా ఆధ్వర్యంలో శనివారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా మిర్యాలగూడ రెండో పట్టణ కార్యదర్శి, నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి పాదూరు గోవర్ధన, మిర్యాలగూడ ఒకటో పట్టణ అధ్యక్షులు జిల్లా కమిటీ సభ్యురాలు కొంపల్లి కౌసల్య మాట్లాడుతూ రోజుకు వందమంది గర్భిణీలు, ఔట్ పేషెంట్లు వస్తున్నారన్నారు. హాస్పిటల్లో నర్సుల కొరత ఉంది ఐదుగురు నర్సులు అవసరం ఉందన్నారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా అన్ని రకాల మందులను టీకాలను ప్రభుత్వం అందుబాటులో ఉంచాలని అన్నారు.

## జెడ్ సర్టిఫికెట్ ద్వారా చేనేత వస్త్రాలకు మెరుగైన మార్కెటింగ్



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జులై 05** జెడ్ సర్టిఫికెట్ ద్వారా చేనేత వస్త్రాలకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయం కలుగుతుందని వీవర్ సర్వీస్ సెంటర్ ప్రతినిధి పవన్, చేనేత రాష్ట్ర నాయకులు తడక వెంకటేశ్వర్లు అన్నారు. పురపాలక కేంద్రంలో శనివారం శ్రీరంజన్ ఇక్కత్ టై అండ్ డై ఆర్టిజన్ అండ్ వర్కర్ ప్రొడ్యూస్ కంపెనీ ఆధ్వర్యంలో ఎం ఎస్ ఎం ఈ %ఓవస% సర్టిఫికెట్ల ధ్రువీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. భద్రావతి కాలనీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు జెడ్ ఫెసిలిటీగా ఎంపికైన ఎనిమిది మంది ఆఫర్ లెటర్లను అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పవన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం %శ్రీ%వివర్ సర్వీస్ సెంటర్ ద్వారా చేనేత రంగ పరిరక్షణ కోసం కృషి చేస్తుందని వారు తెలిపారు. అందులో భాగంగా రూపొందించిన జెడ్ ప్రాముఖ్యత గురించి ఆయన వివరించారు. చేనేత రంగ ఉత్పత్తిలో విషయంలో పాదరదర్శకత తో పాటు ప్రమాణాలను పరిశీలించే విధంగా జెడ్ సర్టిఫికెట్ ప్రాధాన్యత సంతరించుకుంటుందని ఇది చేనేత వస్త్ర ఉత్పత్తిలో మార్కెటింగ్ నాణ్యతను పెంచుతుందని వారు తెలిపారు. తద్వారా మార్కెటింగ్ సదుపాయాలు మెరుగుపడతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత రాష్ట్ర నాయకులు తడక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేనేత అభివృద్ధి కోసం కృషి చేస్తుందని వారు తెలిపారు. అందులో భాగంగా కేంద్రం అందించిన ప్రతి పథకంలో తన వంతు వాటాన్ని ముందుగానే అందిస్తూ చేనేతరంగా పరిశ్రమ అభివృద్ధి తో కృషి చేస్తుందని వారు అన్నారు. ముఖ్యంగా చేనేత కళాకారులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ప్రతి ఒక్క పథకాన్ని లబ్ధి పొందే విధంగా ముఖ్యంగా అవగాహన కలిగి ఉండాలని ఆయన తెలిపారు. అనంతరం ప్రధానమంత్రి సమర్ధ యోజన కింద శిక్షణ తీసుకున్న వారికి సర్టిఫికెట్లప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో వీరితోపాటు శ్రీరంజని ప్రతినిధి యన్నం శివకుమార్, డాక్టర్ సీత లక్ష్మణ్, టైఅండ్డై గౌరవ అధ్యక్షులు కర్నాటి బాలరాజు, చేనేత రాష్ట్ర నాయకులు చింతకింది రమేష్, చేనేత జన సమాఖ్య నాయకులు కర్నాటి పురుషోత్తం, బద్రావతి కాలనీ అధ్యక్షుడు ఏలే శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.


## బిజెపి నూతన రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు సన్మానించిన రతన్ సింగ్



**మిర్యాలగూడ నవభూమి జూలై 5:-** తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికై ఈ రోజు బాధ్యతలు చేపట్టిన రాంచందర్ రావుని శనివారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలోని వారిని కలిసి అభినందించి, శాలువాతో బిజెపి మిర్యాలగూడ నాయకులు రతన్ సింగ్ నాయక్ సత్కరించారు.

## గుండెపోటుతో టీవీ9 జర్నలిస్ట్ ప్రసాద్ మృతి

### ప్రెస్‌క్లబ్‌లో సంతాపం తెలిపిన తోటి జర్నలిస్టులు



**సిరిసిల్ల జులై 5 నవభూమి బ్యూరో:** ప్రముఖ టీవీ9 రిపోర్టర్ గర్దాస్ ప్రసాద్(45) తెల్లవారుజామున గుండెపోటుతో చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అర్ధరాత్రి గుండెపోటు రావడంతో సిరిసిల్ల ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు, మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ తీసుకెళ్లాల్సిందిగా వైద్యులు సూచించారు. కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇవాళ ఉదయం మరణించాడు. జర్నలిస్ట్ ప్రసాద్ అకాల మరణం పట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్. మంత్రి పొన్నం ప్రభాకర్. ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్. సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తో పాటు పలువురు జర్నలిస్టులు సంతాపం తెలిపారు. కాగా మృతుడికి భార్య ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు ఉన్నారు.

నవభూమి
www.navabhoomi.in
6 హైదరాబాద్
ఆదివారం
06 । జులై,2025




# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి:-** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూరు (ఎస్)పూర్వ విద్యార్థులు అనగా 1982 నుండి 1988 వరకు చదువుకున్న విద్యార్థులు వీరందరూ ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి చదువులమ్మ నీడలో పెరిగి వారి విద్యాభ్యాసాన్ని పూర్తిచేసుకుని కొంతమంది వ్యాపారవేత్తలుగా, కొంతమంది రాజకీయ నాయకులుగా, కొంతమంది గవర్నమెంట్ ఎంప్లాయిస్ గా, వారి అమూల్యమైన జీవితాన్ని వివిధ రకాల అభివృద్ధి పథంలోకి ముందుకు సాగారు. విద్యాభ్యాసం ముగించుకొని 37 సంవత్సరాలు గడిచిన అనంతరం ఒక చిన్న ఆలోచనతో చదువులమ్మ ఒడిలో చదువుకున్న బాల్య మిత్రులందరికీ ఒక్కసారి మిత్రులందరినీ కలుసుకోవాలని, చదువు బోధించిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించుకోవాలని తలంచారు, ఈ సంకల్పంతో ఈరోజు నెమికల్ ఎవిజి ఫంక్షన్ హాల్ నందు పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేసుకుని వారి యొక్క గురువులైన శర్మ గారు ,చిలుమల రామిరెడ్డి,మహంకాళి కృష్ణమూర్తి, గిలకత్తుల జానయ్య,.లను ఘనంగా సన్మానించుకున్నారు...ఈ సందర్భంగా 37 సంవత్సరాల తర్వాత కలుసుకున్నటువంటి మిత్రులు ఉద్వేగ భరిత వాతావరణంలో వారి యొక్క పాత జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఉత్సాహంగా ఈ యొక్క కార్యక్రమాన్ని జరుపుకున్నారు... జీవితంలో ఎవరు ఎన్ని అనుభవించినా..స్నేహాన్ని మించి లోకన లేదురా... అనిపించారు.

## వివేకానంద యువజన సంఘం నూతన అధ్యక్షుడిగా గునిగంటి మల్లేష్ గౌడ్



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జులై 05** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోకి వివేకానంద యువజన సంఘం సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గునీ గంటిమల్లేష్ గౌడ్, గౌరవ అధ్యక్షులుగా అంకం యాదగిరి, ఉపాధ్యక్షులుగా జోగు బుచ్చిబాబు, ప్రధాన కార్యదర్శి రేగొండ శ్రీశైలం, సహాయ కార్యదర్శి బత్తుల బాలాజీ, కోశాధికారి చెడు దూపు జానకి రాములు, క్రీడల కార్యదర్శి గోశిక శివకుమార్, కార్యవర్గ సభ్యులుగా భోగ రఘు, అంకం మురళి, వంగూరి పెంటయ్య, చేరాల నరసింహ, చేరాల ప్రకాష్, ఎర్రకుంట్ల చంద్రం, గోంఢ్ల సత్యనారాయణ, కిస్టోజు ప్రభాకర్ చారి, బోడ వీరనారాయణ ఎన్నికయ్యారు.

## పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలన్నింటినీ విడుదల చేయండి

### సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని కోరిన బీసీ నేత లింగంగౌడ్



**మిర్యాలగూడ నవభూమి జూలై 5:-** గత 4 సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలన్నిటిని విడుదల చేయాలని కోరుతూ శనివారం సిఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి నివాసంలో కలిసి విజ్ఞప్తి చేసినట్లు బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కోర్సు పూర్తయిన విద్యార్థులు ఒరిజినల్ ధ్రువపత్రాల కోసం కళాశాలలకు వెళితే పూర్తి ఫీజులు చెల్లిస్తేనే ఒరిజినల్ ధృవపత్రాలు ఇస్తామని కాలేజీ యాజమాన్యాలు చెబుతున్నాయన్నారు. రెండు వేల కోట్లకు టోకెన్లు ఇచ్చి మరీ నిధులు విడుదల చేయకపోవడం సరికాదన్నారు. బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఫీజు రీయంబర్స్మెంట్ మొత్తాన్ని చెల్లించి విద్యార్థులను ఆదుకోవాలని లింగంగౌడ్ కోరారు.

## తెలంగాణ మైనారిటీ గురుకుల కళాశాలలో వంటమనుషుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



**దామెర ఓబులాపూర్) 5 (నవభూమి)**దామెర మండలంలోని మైనారిటీ గురుకుల పాఠశాల కళాశాలలో వంటమనుషులు-1, దోబీ-1, స్వీపర్-1 ఎలక్ట్రీషియన్-1 పోస్టులను భర్తీ చేయుటకు అర్హతగల అభ్యర్థులనుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రమేష్ లాల్ హట్కర్ ఒక ప్రకటనలో తెలిపారు .ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను బయోడేటాతోపాటు ఆధార్ కార్డు నకలు , రెండు ఫోటోలను నేరుగా పాఠశాలలో ఈ నెల 6 నుండి 10వ తేదీ వరకు , పని దినాలలో ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 4 గంటలలోపు సమర్పించాలని కోరుతూ , ఎలక్ట్రీషియన్ పోస్టుకు ప్లంబింగ్ నైపుణ్యం కూడా ఉండాలని తెలిపారు .సంప్రదించాల్సిన చిరునామా తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల మరియు కళాశాల , %బాదీ%% క్యాంపస్ , శైలానిబాబా దర్గా ప్రక్కన , ఒగ్లాపూర్ .వివరాలకు 9949300368, 9573969991, 7780167736,7995057981 నంబర్లకు సంప్రదించగలరు.

## మోటారును వ్యవసాయబావిలో పడవేసిన వ్యక్తులపై చర్యలుతీసుకోవాలని ఫిర్యాదు చేసిన అక్కెమ్ భాగయ్య




**సిరిసిల్ల జులై 5 నవభూమి బ్యూరో** అక్కెమ్ భాగయ్య వ్యవసాయ పొలంలోని బావిలో మోటారును వేసిన వేసినరని ప్లగులు ఆటోమేటిక్ స్టార్టర్లు గుర్తు తెలియని వ్యక్తులు బావిలో వేశారని దీని ద్వారా వ్యవసాయపొలం లో పట్టడానికి మోటారు లేనందున వ్యవసాయ బావిలో మోటారు వేసిన వ్యక్తుల పై చట్ట పరమైన చర్యలు తీసుకోగలరని ఇల్లంతకుంట మండలం ఎస్సై గారికి ఫిర్యాదు చేసిన అక్కెమ్ బాగయ్య

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు

### రావుల నారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి

**వీపనగండ్ల జులై 6 నవభూమి** అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో మెరుగైన చికిత్స పొందిన వారికి సీఎంఆర్ఎఫ్ పథకం వరం లాంటిదని మండల కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు మండల రైతు భందు సమితి మాజీ అధ్యక్షులు రావుల నారాయణ రెడ్డి, వల్లభపురం మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి అన్నారు.శనివారం వీపనగండ్ల మండల పరిధిలోని వల్లభాపురంలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో మెరుగని చికిత్స పొందిన కాశీవిశ్వనాథ సంధ్య కు మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా మంజూరైన 40,000/- రూపాయల చెక్కును మండల కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు మండల రైతు భందు సమితి మాజీ అధ్యక్షులు రావుల నారాయణ రెడ్డి, వల్లభపురం మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,,, ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# పేదోడి కంటి చూపుల్లో టాస్క్

## సీఓఓ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి

- మొదటి రోజు 800 మందికి పైగా శిబిరానికి హాజరు
- 600 మందికిపైగా కంటి పరీక్షలు
- 35 మందిపేషెంట్లు కంటి శుక్లాల సర్జరీలకి ఎంపిక
- 300 పైగా ఉచిత కంటి అద్దాల పంపిణి







**కల్వకుర్తి,జులై 5,నవభూమిన్యూస్:-**కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని సికేఆర్ ఫంక్షన్ హాల్లోఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ఐక్యత ఫౌండేషన్%ు% శంకర నేత్రాలయ వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిభిరం సేవలు స్థానిక ప్రముఖ డా.దామోదర్ రెడ్డి చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.జడ్జిశ్రీదేవి శిబిరాన్ని సందర్శించి ఉచిత కంటి వైద్య శిభిరం సేవలను పరిశీలించి,అద్దాల పంపిణి,కంటి సర్జరీలకు సంబంధించిన పలు విషయాలు వైద్యుల బృందంతో చర్చించి వారిని అభినందించడం జరిగింది...ఈ సందర్భంగా జడ్జిశ్రీదేవి మాట్లాడుతూసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సేవలు అభినందనీయం అని,గత కొన్ని నెలలుగా నేను ఎక్కడ చూసినా సుంకిరెడ్డిసామాజిక సేవలు గమనిస్తున్నానని,వాటికి సంబంధించిన పలు గురించి కూడా నేను తెలుసుకున్నానని,వారికి సమాజం పట్ల,ప్రజలకు ఏదో చెయ్యాలనే సేవా దృకృథానికి అభినందిస్తున్నానని,సుంకిరెడ్డి లాగే ప్రతి ఒక్కరు సమాజం పట్ల ఎంతో కొంత సేవ దృకృథాన్ని అలవర్చుకోవాలని,పేదలకు ఉచిత కంటి సర్జరీలు,అద్దాల పంపిణి వంటి వ్యయంతో కూడుకున్న సేవలను పేద ప్రజలకి అందిస్తున్నందుకు వారిని ఈ సందర్భంగా అభినందనలు తెలియజేస్తు,ఒక గొప్ప కార్యక్రమానికి ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.డా.దామోదర్ రెడ్డిమాట్లాడుతూ...కల్వకుర్తి ప్రాంతంలో ఇంత గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టి,పేదలకు ఉచితంగా సర్జరీలు చేసి,వారికి అన్ని విధాలుగా అండగా ఉంటున్నారని వారి గొప్ప సేవలు కల్వకుర్తి ప్రజలకు అందిస్తున్నందుకు ఈ సందర్భంగా సుంకిరెడ్డికి అభినందనలు తెలియజేస్తు,గొప్ప కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు,టాస్క్- సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూపేద ప్రజలు తమ తమ ఆర్థిక ఇబ్బందులు,పలు కారణాల వలన కంటి సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్నారని, నియోజకవర్గంలో కంటి సమస్యతో ఇబ్బంది పడుతున్నప్రతి పేదవాడికి తన వంతు ప్రయత్నంగా అండగా ఉండటానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టానని,మా కార్యక్రమం ప్రారంభోత్సవానికి విచ్చేసి,తమ విలువైన సమయాన్ని కేటాయించి,పలు సూచనలు అందించిన సీనియర్ జడ్జిశ్రీదేవికి స్థానిక,డా.దామోదర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పవన్ కుమార్ రెడ్డి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బీస బాలరాజు,యువజన నాయకులు పర్శపాకుల రమేష్,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిధులు గోల్‌మాల్



**మంచిర్యాల, నవభూమి:-** జిల్లా కేంద్రంలోని హైటెక్‌సిటీ కాలనీలో ఉన్న 'మంచిర్యాల క్లబ్' లో పెద్ద మొత్తంలో నిధులు గోల్‌మాల్ అయినట్లు తెలుస్తోంది. రిక్రియేషన్ పేరిట నిర్వహిస్తున్న క్లబ్‌లో పేకాటే ప్రధానంగా కార్యకలాపాలు సాగుతుండగా, జిమ్, స్విమ్మింగ్ పూల్, షటిల్ కోర్టు కూడా అందుబాటులో ఉన్నాయి. ఇక్కడ సభ్యత్వం పొందాలంటే పెద్దమొత్తంలో సభ్యత్వ రుసుం చెల్లించాల్సి ఉంటుంది. క్లబ్‌కు అనుసంధానంగా బార్ కూడా ఉండటంతో పేకాట ఆడుతూ మద్యం సేవించడం ఇక్కడ అనవాయితీగా వస్తోంది. ఇందులో రాజకీయ ప్రముఖులు, ప్రభుత్వ ఉద్యోగులు, రియల్ ఎస్టేట్, వడ్డీ వ్యాపారులు సభ్యులుగా ఉన్నారు. ఇక్కడ పేకాట నిత్యకృత్యమన్న విషయం రామగుండం కమిషనరేట్ పోలీసుల దాడుల్లో వెల్లడైంది.ఖరీదైన సభ్యత్వం....మంచిర్యాల క్లబ్‌లో సభ్యత్వం అత్యంత ఖరీదైంది. డబ్బులు కట్టగలిగే స్తోమత ఉంటే చాలు.. ఎలాంటి అర్హత లేకపోయినా ఇక్కడ సభ్యత్వం తీసుకోవచ్చు. ప్రస్తుతం మంచిర్యాల క్లబ్‌లో సభ్యత్వం తీసుకోవాలంటే రుసుం కింద 1.5 లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు. పేకాట వ్యసనం ఉన్నవారు స్తోమత లేకపోయినా ఫైనాన్స్‌ల్లో అప్పులు తెచ్చి మరీ సభ్యత్వం తీసుకుంటారని వినికిడి. మంచిర్యాల క్లబ్‌లో ప్రస్తుతం 750కుపైగా సభ్యులు ఉన్నారు. క్లబ్‌లో లక్షలు చెల్లించి సభ్యత్వం తీసుకున్న వారిలో అనేక మంది పేకాటలో నష్టాలు వచ్చి రోడ్డున పడ్డవారేనన్న ప్రచారమూ ఉంది. సంపన్నుల సంగతి పక్కన బెడితే మేకపోతు గాంభీర్యం ప్రదర్శించి ఉన్నది పోగొట్టుకున్న వారే ఇక్కడ అధికంగా ఉన్నట్లు సమాచారం.నిబంధనలకు పాతర...రిక్రియేషన్ పేరిట కొనసాగుతున్న మంచిర్యాల క్లబ్‌లో రమ్మీ పేరిట జూదం ఆడుతుంటారని సమాచారం. ఒక్కో గేమ్‌కు మూడువేల రూపాయల చొప్పున చెల్లిస్తూ, పెద్దమొత్తంలో పేకాట రాయుళ్లు పందెం కాస్తుంటారు. ప్రతీరోజు దాదాపు 100 మంది వరకు ఇక్కడ పేకాట ఆడుతుంటారు. వీటికి అదనంగా క్లబ్ నిర్వాహకులు సభ్యులకు రిక్రియేషన్ టూర్లు ఏర్పాటు చేస్తుంటారు. సాయంత్రం వేళ వందలాది మంది పేకాట కోసం ఇక్కడికి వస్తుంటారని సమాచారం. అయితే నేరుగా డబ్బులు టేబుల్‌పై ఉంచకుండా కాయిన్‌లు ఉపయోగిస్తూ గేమ్ ఆడుతుంటారు.పోలీసుల దాడుల్లో పట్టుబడ్డ పేకాట రాయుళ్లు...రామగుండం కమిషనరేట్ పోలీసులు 2019 జూన్ 3న మంచిర్యాల క్లబ్‌పై దాడులు నిర్వహించి, పేకాట ఆడుతున్న 36 మందిని అరెస్టు చేశారు. దాడుల సందర్భంగా పేకాట రాయుళ్ల నుంచి పోలీసులు 237 కాయిన్‌లతోపాటు రూ. 6.21 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. దీంతో అక్రమంగా సాగుతున్న పేకాట బాగోతం బట్టబయలైంది. ఇలా పలుమార్లు క్లబ్‌పై పోలీసుల దాడులు జరుగగా, కొంతకాలం తరువాత మళ్లీ తమ కార్యకలాపాలు కొనసాగించడం ఆనవాయి తీగా వస్తోంది. కరోనా సమయంలో కొంతకాలంపాటు క్లబ్‌లో కార్యకలాపాలు నిలిచిపోగా, మళ్లీ ఊపందుకున్నాయి.రూ. మూడు కోట్లు పక్కదారి..మంచిర్యాల క్లబ్ నిర్వహణకు ప్రత్యేక కమిటీ ఉంటుంది. ఈకమిటీ ఆధ్వర్యంలోనే వివిధ కార్యకలాపాలు కొనసాగుతుంటాయి. గతంలో ఐబీ సమీపంలో ఉన్న క్లబ్‌ను 15 సంవత్సరాల క్రితం హైటెక్‌సిటీలోని నూతన భవనంలోకి మార్చారు. అప్పటి నుంచి సభ్యత్వం తీసుకునే వారి సంఖ్య క్రమేపీ పెరిగింది. క్లబ్ పేరిట బ్యాంకుల్లో డిపాజిట్లు కూడా పెరిగాయి. దాదాపు మూడు కోట్ల రూపాయల పై చిలుకు నిధులు క్లబ్‌పేరిట బ్యాంకుల్లో జమ అయ్యాయి. అయితే ఎప్పటికప్పుడు నూతన కమిటీని ఎన్నుకోవలసి ఉండగా, దశాబ్దకాలం పాటు అదే కమిటీని కొనసాగించారు. ఆసమయంలో కమిటీ సభ్యులది ఆడిందే ఆటగా తయారైంది. కాలక్రమేణా బ్యాంకుల్లో నిల్వ ఉన్న నగదు మొత్తం మాయమైంది. ప్రస్తుతం క్లబ్ పేరిట చిల్లగవ్వ కూడా లేదని సమాచారం. సా?ధారణంగా టూర్‌ల సమయంలో సభ్యులు 40 శాతం, క్లబ్ నుంచి 60 శాతం ఖర్చులు వెచ్చిస్తుంటారు. డబ్బు లు లేకపోవడంతో నాలుగైదు సంవత్సరాలుగా టూర్‌లు బంద్ చేసినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, ఈ మధ్యకాలంలో హైద్రాబాద్‌లో ఉన్న పలు క్లబ్‌లతో మంచిర్యాల క్లబ్‌ను అనుసంధానం కూడా చేసినట్లు తెలిసింది. తద్వారా మంచిర్యాల క్లబ్ సభ్యులకు హైద్రాబాద్‌కు వెళ్లి కూడా పేకాట ఆడే వెసులుబాటును నిర్వాహకులు కల్పించారు. క్లబ్‌లో నిధుల గోల్‌మాల్ విషయమై జోరుగా చర్చ జరుగుతుండటం, మూడు రోజుల క్రితం స్థానిక ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు క్లబ్‌లో గోల్‌మాల్ అయిన నిధులను కక్కిస్తాని బాహాటంగా హెచ్చరించడంతో ఈ అంశం తీవ్ర చర్చనీయాంశం అవుతోంది.

# యాదగిరిక్షేత్రాన్ని దర్శించడం పూర్వజన్మ సుకృతం

**యాదగిరిగుట్ట, నవభూమి:-** అత్యంత శక్తిమంతమైన యాదగిరిగుట్ట క్షేత్రాన్ని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతమని సుప్రీంకోర్టు న్యాయమూర్తి, జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. యాదగిరిగుట్ట క్షేత్రాన్ని నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ మెంబర్ భరత్ పరషార్, రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ మెంబర్ సిహెచ్ పంచాక్షరితో కలిసి శుక్రవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంచనారసింహుడి ఆశీస్సులు పొందడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఆలయ నిర్మాణం అద్భుతంగా ఉందన్నారు. ఆలయంతోపాటు పరిసరాల పరిశుభ్రతకు ఇస్తున్న ప్రాధాన్యాన్ని ఆయన ప్రశంసించారు. స్వామివారి ఆశీస్సులు దేశ ప్రజలపై ఎల్లవేళల ఉండాలని ఆకాంక్షించారు. ఆయనవెంట కలెక్టర్ ఎం.హనుమంతరావు, జిల్లా ప్రధాన న్యాయాధికారి జయరాజు, భువనగిరి జోన్ డీసీపీ అక్షాంశ్ యాదవ్, జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి మాధవిలత, యాదగిరిగుట్ట జూనియర్ సివిల్ జడ్జి చండీశ్వరి, అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి, భువన గిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, ఆలయ అధికారులు ఉన్నారు.



## కొల్లాపూర్ తాలూకా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్స్‌గా ఎన్నికైన భరత్ చారి:మల్లేష్ యాదవ్



**వీపనగండ్ల జులై 6 నవభూమి** మంత్రి జూపల్లి కృష్ణారావు మరియు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జూపల్లి అరుణ్ ఆదేశాల మేరకు కొల్లాపూర్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ కొల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు అల్వాలా రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ కమిటీ నీ ప్రకటించడం జరిగింది. ఈ కమిటీ లో వీపనగండ్లల మండలం కల్వరాల గ్రామానికి చెందిన భరత్ చారి, తంగేడి మల్లేష్ యాదవ్‌ను కొల్లాపూర్ తాలూకా కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్స్ గా నియమించారు. ఈ సందర్భంగా ఎన్నికైన భరత్ చారి, మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ,,మా పై నమ్మకం ఉంచి ఈ అవకాశాన్ని కల్పించిన మంత్రి జూపల్లి కృష్ణారావు యువ నాయకులు జూపల్లి అరుణ్ మరియు నాగర్ కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## ప్రతి వాహనదారుడు నంబర్ ప్లేట్ గలిగిన వాహనాన్ని మాత్రమే నడపాలి

### ఎస్సై అరవింద్





**మోమిన్ పేట్(నవభూమి ప్రతినిధి)** ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు నంబర్ ప్లేట్ గల వాహనాన్ని మాత్రమే నడపాలని మోమిన్ పేట ఎస్ఐ అరవింద్ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వచ్చి పోయే వాహనాలను తనిఖీ చేయగా నంబర్ ప్లేట్ లేని వాహనాలను ఆపి వాటికినంబర్ ప్లేట్ వేయించి పంపారు. అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ప్రతి వాహనదారుడు రోడ్డు నియమ నిబంధనలను పాటించి తమ వాహనాలను నడుపుకోవాలని అలాగే వాహనం నడిపేటప్పుడు సెల్ ఫోన్ మాట్లాడరాదని, అలాగే,అతివేగంగా వాహనాన్ని నడపకూడదని ఆయన సూచించారు. వాహనదారులు కూడళ్ల వద్ద, ఇరువైపులా చూసి మాత్రమే రోడ్డును దాటాలన్నారు .వాహనం నడుపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ను ధరించాలని ఆయనసూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శంకర్ నాయక్ కానిస్టేబుల్ విప్లవ్ కుమార్ శ్రీనివాస్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## కాటారం మండల ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**కాటారం,జూలై 5 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం ను శనివారం రోజున గారెపల్లి లోని అయ్యప్ప ఫంక్షన్ హాల్ లో ఆర్యవైశ్య సంఘం సభ్యులందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ఎన్నికలకు ఎలక్షన్ ఆఫీసర్ గా భూపాలపల్లి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి తణుకు శ్రీనివాస్, పరిశీలకులుగా భూపాలపల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం తక్షణ మాజీ అధ్యక్షుడు పాలవరపు శ్రీనివాస్ లు వ్యవహరించారు.కాటారం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడుగా మద్ది నవీన్ కుమార్,ప్రధాన కార్యదర్శిగా బీరెల్లి రమేష్, కోశాధికారిగా దారం నంద కిషోర్ లను భూపాలపల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పవిత్రం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షుడు పవిత్రం శ్రీనివాస్ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియ జేస్తూ,శాలువాతో సన్మానం చేసి ప్రమాణ స్వీకారం చేయించాడు.ఈ కార్యక్రమంలో కాటారం మండల ఆర్యవైశ్య సంఘం తక్షణ మాజీ అధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్,చిట్యాల ఆర్యవైశ్య సంఘం నాయకుడు నూక రాజు,కాటారం అవోపా అధ్యక్షుడు మద్ది లక్ష్మి నరసింహమూర్తి,కాటారం కిరాణా వర్తక సంఘం అధ్యక్షుడు కలికోట శ్రీనివాస్,పిరమిడ్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు అనంతుల రమేష్ బాబు,అయ్యప్ప ఆలయ చైర్మన్ బచ్చు ప్రకాష్,మద్ది రవి కుమార్,పల్లెపాటి ప్రకాష్,చిట్టూరు శ్రీనివాస్,చిట్టూరీ రవీందర్,అల్లాడి చంద్రమౌళి,అల్లాడి మహేష్,నర్సిన శ్రీనివాస్, బీమారపు రాజబాపు, పడకంటి ప్రకాష్,దారం సంతోష్,చందా విజయభాస్కర్,రావికంటి అశోక్, అల్లాడి ఓం ప్రకాష్,అల్లాడి కిరణ్,అల్లాడి సదాశివు, మద్ది రాజబాపు,బీరెల్లి తిరుమలేశ్,ముక్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# అనుమతులు లేని ఆర్ఎంపి,పిఎంపి క్లినిక్‌లపై చర్యలు తీసుకోవాలి



**రామకృష్ణాపూర్-నవభూమి** అనుమతులు లేని ఆర్ఎంపి,పిఎంపి క్లినిక్ లపై చర్యలు తీసుకోవాలని సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ సీపీఐ జిల్లా సమితి సభ్యులు వనం సత్యనారాయణ డిమాండ్ చేశారు.శనివారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు.పట్టణం లోని ఆర్ ఎంపీ డాక్టర్ లు హద్దు అదుపు లేకుండా స్వంతగా పరీక్షలు నిర్వహిస్తూ ఇష్టారీతిన వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ధ్వజమెత్తారు.జిల్లా వైద్య అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వలన వారు ఇష్టారీతిన వైద్యం చేస్తున్నారని మండిపడ్డారు. శుక్రవారం గొల్లపల్లి శ్రీనాథ చారి స్థానిక కాకతీయ కాలనీకి చెందిన వ్యక్తి భగత్ సింగ్ నగర్ కు చెందిన ఆర్ ఎంపీ డాక్టర్ ఇంజెక్షన్ ఇచ్చిన తర్వాత కొద్దీ సేపటికి మరణించాడని పేర్కొన్నారు.కుటుంబ సభ్యులు అతని పై పట్టణ పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేసిన ఎలాంటి కేసు నమోదు కాలేదని అన్నారు.పోలీసులు ఇప్పటికైన కేసు నమోదు చేసి ఆర్ఎంపి వైద్యుని పై చర్యలు తీసుకోవాలని కోరారు.అంతేకాకుండా ఒక పక్క బాధితుడు మరణించి దుఃఖం లో ఉంటే బాధితుల పక్షాన నిలబడవలసిన పోయి కొంత మంది నాయకులు ఆర్ఎంపి పక్షాన నిలబడి అతనికి మద్దతు ఇస్తూ 2లక్షలకు సెటిల్ మెంట్ చేసి కేసు నమోదు కాకుండా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తున్నదని తెలిపారు.ఒక నిండు ప్రాణానికి 2లక్షల విలువ కట్టడం అనేది చాలా దురదృష్ట కరమని పోలీసులు వైద్య అధికారులు స్పందించి బాధిత కుటుంబానికి అండగా నిలబడి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ పట్టణ కార్యదర్శి మిట్టపెల్లి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇప్పకాయల లింగయ్య, సిపిఐ జిల్లా సమితి సభ్యులు నక్క వెంకటస్వామి, కాదండి సాంబయ్య, మిట్ట పెల్లి ఫౌల్ ,మామిడి గోపి ,సీపీఐ నాయకులు పోలవేని చందర్, ఎగుడ మొండి తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిబా పూలే హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి

### మూడు చోట్ల హాస్టల్ పిల్లలు,ఎటు సరిపోని రూమ్స్

### అన్యాయంగా పిల్లల భవిష్యత్తుతో ఆడుకుంటున్న రాజకీయ నాయకులు

### ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరన్





**కాటారం,జూలై 5 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిబా పూలే హాస్టల్ లో సరిపోను రూముల లేక,హాస్టల్ విద్యార్థులను మూడు చోట్ల ఉంచుతున్నారని,రాజకీయ నాయకులు విద్యార్థుల భవిష్యత్ తో ఆడుకుంటున్నారని భూపాలపల్లి జిల్లా ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు బొడ్డు స్మరన్ పేర్కొన్నాడు.ఈ సందర్భంగా భారత విద్యార్థి సమైక్య ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం రోజున హాస్టల్ ను సందర్శించి విద్యార్థుల సమస్యలు తెలుసుకోవడం జరిగింది అన్నారు.విద్యార్థులు వారి సమస్యలను చెబుతూ కనీస గ్రౌండ్ సౌకర్యం లేదని,ఎంట్రెన్స్ కాడా బురద తో నిండి పోయిందని,గ్రౌండ్ ఉన్న కొద్దిపాటి గ్రౌండ్ లో కూడా బురద ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నిసార్లు చెప్పినా ఏ అధికారులు పట్టించు కోవడం లేదని విద్యార్థి సంఘాల నాయకులతో ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే ఎస్ఎఫ్ఐ నాయకులు వాళ్ల సమస్యలు తెలుసు కుని వాళ్ళ సమస్యలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.ఈ కాటారం డివిజన్ లో విద్యారంగ సమస్యల పై ఎన్నిసార్లు వినతి పత్రం ఇచ్చిన అధికారుల తీరు బర్రె మీద నీళ్లు పడ్డట్టే ఉందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరణ అన్నారు.వెంటనే హాస్టల్ సౌకర్యాలు ఉన్నతాధికారులు పట్టించుకోకపోతే ఎస్ఎఫ్ఐ పోరుబాట నిర్వహిస్తామని విద్యారంగ సమస్యల పై యాత్ర పెట్టబోతున్నామని అన్నారు.ఈ కార్య క్రమంలో కాటారం డివిజన్ అధ్యక్షుడు శ్రావణ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి బిజెపి రాష్ట్ర నాయకులు ఎం జనార్దన్ రెడ్డి ఆర్థిక సహాయం



**కల్వకుర్తి,ఊరుకొండ,జూలై 5,నవభూమిన్యూస్:-** నాగర్ కర్నూలు జిల్లా కోరుకొండ మండలం తిమ్మనపల్లి గ్రామానికి చెందిన సల్వాది బాలమ్మ సాయంత్రం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది.ఈవిషయాన్ని గ్రామ బిజెపి నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మృతుని కుటుంబానికి అండగా నిలుస్తూ అండగా తక్షణ సహాయం కింద 5000 రూపాయలు సహాయం చేయడం జరిగింది.ఈకార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు శివుడు సీనియర్ నాయకులు సల్వాది శేఖర్ గ్రామ అధ్యక్షులు ఆవుల ముత్యాలు దండు ఆంజనేయులు భాస్కర్ శీను భద్రయ్య పి తిరుపతయ్య జిడ్డు జంగయ్య గ్రామ పెద్దలు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లతో నెరవేరుతున్న సొంతింటి కల

### కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు

**మోమిన్ పేట్ (నవభూమి ప్రతినిధి)** ఇందిరమ్మ ఇంటి నిర్మాణంతో పేద ప్రజలు తమ సొంతింటి కలను నిజం చేసుకుంటున్నారు. శనివారం నాడు మోమిన్ పెట్ మండల పరిధిలోని కేసారం గ్రామంలో గ్రామపంచాయతీ సెక్రటరీ రవి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోశారు ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా సొంత ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతూ అవస్థలు పడుతున్న మాకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులకు మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అలాగే శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు మా పేదరికాన్ని గుర్తించి మాకు ఇల్లు మంజూరు చేసిన ప్రభుత్వానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ రవి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రయ్య నాయకులు లాయక్ అలీ ఆనందం మైపాల్ నందు విజయ్ కుమార్ మాణయ్య సంగమేశ్ మరియు లబ్ధిదారు లక్ష్మీగారి కమలమ్మ అలాగే ఇందిరమ్మ కమిటీ సభ్యులు గౌస్ బాల్ రాజ్ కిష్టయ్య రమేష్ మరియు కార్యకర్తలు శ్రీనివాస్ కుమార్ రాజు శాంతయ్య తదితరులు పాల్గొన్నారు



# చెరువుల్లోకిచేరని చేపలు



**వనపర్తి, నవభూమి:-** చెరువులు, రిజర్వాయర్లలో చేప పిల్లలను ఎప్పుడు వదులుతారని మత్స్యకారులు ప్రశ్నిస్తున్నారు. మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి గత ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టింది. దీంతో మత్స్యకారుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కలిగింది. ఎదిగిన చేపల విక్రయం ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి చేకూరింది. ఆ తరువాత రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పథకాన్ని కొనసాగించింది. అలాగే గత ఏడాది కూడా చేప పిల్లలను పంపిణీ చేసింది. చెరువులు, కుంటల్లో చేప పిల్లలను వదిలేందుకు ప్రతీ సంవత్సరం ఏప్రిల్ మాసంలో టెండర్ల ప్రక్రియను ప్రారంభించేది. కానీ ఈ ఏడాది జూలై నెల వచ్చినప్పటికీ ఇంకా ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు రాలేదు. టెండర్లు పిలువలేదు. దీంతో చేప పిల్లల పంపిణీపై నీలినీడలు అలుముకున్నాయి. పంపిణీ చేస్తారా? లేదా? అని మత్స్యకారులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు చేప పిల్లల పంపిణీపై ప్రభుత్వం ఎలాంటి ఆదేశాలూ రాకపోవడంతో అమలుపై సందిగ్ధం నెలకొన్నది.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా...ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 5 వేలకు పైగా చెరువులు, కుంటలు, 15 రిజర్వాయర్లు ఉన్నాయి. వాటిలో ప్రతీ ఏటా 8 కోట్లకు పైగా చేప పిల్లలను వదులుతూ వస్తున్నారు. అవి పెరిగి పెద్దయ్యాక వాటిని విక్రయించి వేలాది మంది మత్స్యకారులు ఉపాధి పొందుతున్నారు. ఒక్క వనపర్తి జిల్లాలోనే 142 మత్స్యకారుల సంఘాలున్నాయి. వాటిల్లో 13,600 మంది సభ్యులున్నారు. వీరంతా చేపల విక్రయంపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. కానీ ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు రాకపోవడంతో వారంతా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారుల వద్దకు వెళ్లి మొరపెట్టుకుంటున్న ఫలితం ఉండటం లేదు. ప్రభుత్వం నుంచి తమకు ఆదేశాలు రాలేదని చెప్పుండటంతో నిరాశ వ్యక్తం చేస్తున్నారు.సకాలంలో పంపిణీ చేయాలి జిల్లాలో ప్రతీ సంవత్సరం అదును దాటిన తరువాత చేప పిల్లలను సెప్టెంబర్ నుంచి నవంబర్ నెల వరకు పంపిణీ చేస్తున్నారు. వాటిలో ప్రధానంగా నాలుగు రకాలైన బొచ్చ, రౌట, మోస్, బంగారు తీగలను వదులుతున్నారు. కానీ సరైన సమయంలో వదలకపోవడంతో చేప పిల్లలు ఎదగడం లేదు. దీంతో తమకు మేలు జరగడం లేదని చెప్తున్నారు. ఆగస్టులోపు చెరువుల్లో చేపలను వదిలితే బాగా ఎదుగుతాయని అంటున్నారు. అయితే కాంట్రాక్టర్లు కూడా నాసిరకం చేప పిల్లల్ని పంపిణీ చేస్తున్నారని, దీంతో అవి ఆశించిన మేర ఎదగడం లేదని ఆరోపిస్తున్నారు.చేపలకు బదులు నగదు ఉచితంగా చేప పిల్లలు పంపిణీకి బదులుగా సొసైటీలకు నగదు బదిలీ చేయాలని పలువురు మత్స్యకారులు డిమాండ్ చేస్తున్నారు. చేపలకు బదులుగా నగదు బదిలీ చేస్తే తామే నాణ్యమైన చేప పిల్లల్ని కొనుగోలు చేసి తెచ్చుకొని సరైన సమయంలో చెరువులు, కుంటల్లో వదులుకుంటామని చేప్తున్నారు. ఈ ఏడాది నుంచి అయినా నగదు బదిలీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతుందని మత్స్యకారులు ఆశిస్తున్నారు.ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాలేదు.చేప పిల్లల పంపిణీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాలేదు. ఆదేశాలు వచ్చిన వెంటనే టెండర్ల ప్రక్రియను పూర్తి చేస్తాం. ఆ వెంటనే వాటిని చెరువుల్లో వదిలేందుకు చర్యలు తీసుకుంటాం. మా దగ్గరికి వచ్చే మత్స్యకారులకు కూడా ఇదే సమాధానం చెప్పి పంపిస్తున్నాం.


# ‘ఇందిరమ్మ ఇళ్ల’కు ఆటంకాలు



**నల్లగొండ నవభూమి:-** ఇసుక కొరత ఓవైపు.. పెరిగిన ధరలు మరోవైపు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను అతలాకుతలం చేస్తున్నాయి. ప్రభుత్వం మంజూరు చేసే మొత్తానికి, చేసే ఖర్చు రెట్టింపు కానుండడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సిమెంట్, స్టీలు, ఇటుకలను తక్కువ ధరకు ఇప్పించేలా చర్యలు తీసుకుంటే ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెరుగుతుందని పేర్కొంటున్నారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 12 నియోజకవర్గాలకు సంబంధించి రెండు దశల్లో ఇప్పటివరకు 39,995 ఇళ్లను మంజూ రు చేశారు. ఇందులో ఇప్పటివరకు కేవలం 24 ఇళ్లు మాత్రమే నిర్మాణాలు పూర్తయ్యాయి.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇం దిరమ్మ ఇళ్ల పథకంలో లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణం లో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇసుక, సిమెం టు, ఇటుకల ధరలు ఆకాశాన్నంటడంతో ప్రభుత్వ నిర్దేశిత వ్యయంలో ఇంటి నిర్మాణం పూర్తికావడం కష్టమేనన్న అనుమానాలున్నాయి. ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక సేకరణ ప్రధాన సమస్యగా మారింది. మరోవైపు సిమెంట్, ఇనుము ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో ఇంటి నిర్మాణం లబ్ధిదారులకు భారంగా మారింది. ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లకు రూ.5లక్షలు చెల్లిస్తున్నప్పటికీ లబ్ధిదారులకు ఇంతకు రెట్టింపు స్థాయిలో ఖర్చు పెట్టాల్సి వస్తుందని చెబుతున్నారు. వీలైనంత వరకు ఇసుక, సిమెంట్ ధరలను అందుబాటులోకి తెస్తే ప్రభుత్వం ఆశించినరీతిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు కొనసాగి ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని, ఆ దిశగా ఉన్నతాధికారులు చొరవ తీసుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు.ఇసుక కొరతపై ప్రస్తావన ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వం ఉచితంగా ఇసుకను కేటాయించినా లబ్ధిదారులకు ఇసుక అందుబాటు లో లేని పరిస్థితి కొనసాగుతోంది. ఇటీవల జిల్లా ఇన్‌చార్జి మంత్రి లక్ష్మణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఉమ్మడి జిల్లా సమీక్షా సమావేశంలో ఇసుక కొరతపై ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ప్రస్తావించడం ఇసుక కొరత తీవ్రత ను తెలియజేస్తోంది. మునుగోడు నియోజకవర్గంలోని సంస్థాన్‌నారాయణపురం మండలంలో ఇసుక రీచ్‌లు లేనందున ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక అందుబాటులో లేదని, వారికి పొరుగున మండలాల్లో ఇసుకను కేటాయించాలని కోరారు. ఒక్క ఈ మండల మే కాకుండా ఉమ్మడి జిల్లావ్యాప్తంగా దాదా పు 20 మండలాల వరకు ఇసుక కొరత ఉం దని, ఈ మండలాల్లో స్థానికంగా ఉన్న చిన్న, చిన్న వాగులను ఇప్పటికే ఇసుక మాఫియా లూటీ చేయడంతో ఇసుక లేకుం డా పోయిందని, క్షేత్రస్థాయి పరిస్థితిని గుర్తించి అధికారులు ఈ మండలాల లబ్ధిదారులకు వేరే ప్రాంతాల్లో ఇసుకను కేటాయించాలని లబ్ధిదారులు కోరుతున్నారు. అదే విధంగా ఇసుక రీచ్‌లు ఉన్న చోట సైతం నాణ్యమైన ఇసుకను ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇవ్వడం లేదని, దీంతో లారీకి రూ.30వేల వరకు చెల్లించి బ్లాక్‌లో ఇసుకను కొనాల్సి వస్తుందని లబ్ధిదారులు వాపోతున్నారు. కలెక్టర్లు, మైనింగ్ అధికారులు ఈ విషయమై క్షేత్రస్థాయి పరిశీలన జరిపి వాస్తవికత ఆధారంగా సమీక్షించి ఇసుకను కేటాయించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.నామమాత్రంగా కమిటీలు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు తక్కువ ధరకు సిమెంట్, ఇనుము, ఇటుకలు అందించేందుకు వీలుగా వ్యాపారులను ఒప్పించడంతోపాటు, ధరలను పెంచకుండా నియంత్రించే నిమిత్తం ఏర్పాటు చేసిన మండల స్థాయి ప్రైస్‌మానిటరింగ్ కమిటీలు నామమాత్రంగా మారాయి. ఈ కమిటీలు ఏర్పాటయినప్పటికీ ఇందిరమ్మ లబ్ధిదారులకు తక్కువ ధరకు సిమెంటు, ఇటుకలు, ఇనుమును అందించలేకపోతున్నారని, దీంతో వ్యాపారులు చెప్పిన ధరకే కొనుగోలు చేయాల్సి వస్తుందని లబ్ధిదారులు చెబుతున్నారు. ప్రధానంగా సిమెంట్ ఇటుకల్లో నాణ్యత ఉండడం లేదని, దీంతో మట్టి ఇటుకలు కొనుగోలు చేస్తున్నామని, దీంతో ఖర్చు పెరుగుతుందని లబ్ధిదారులు వాపోతున్నారు. సిమెంట్, ఇటుకల ధరలు పెరగకుండా తక్కువ ధరకు వచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు.మంజూరులో ఉన్న వేగం, నిర్మాణంలో కరువు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఉన్నంత వేగం నిర్మాణంలో కరువయింది. నిర్మాణంలో క్షేత్రస్థాయిలో స్థలం కొరత, స్థలం ఉన్నవారికి నిధుల కొరత, సిమెంట్, ఇసుక తదితర సామగ్రి లభ్యతలో ఇబ్బందులతో నిర్మాణాల్లో జాప్యం జరుగుతోంది. మొత్తం 12 నియోజకవర్గాలకు సంబంధించి రెండు దశల్లో ఇప్పటివరకు 39,995 ఇళ్లను మంజూరు చేశారు. ఇందులో ఇప్పటివరకు కేవలం 24 ఇళ్లు మాత్రమే నిర్మాణాలు పూర్తయ్యాయి. మొత్తం 8,887 ఇళ్లు గ్రౌండింగ్ చేయగా, 205 ఇళ్లు శ్లాబ్ వేశారు. మరో 613 ఇళ్లు గోడల నిర్మాణాలు పూర్తయి స్లాబ్ వేయడానికి సిద్ధంగా ఉన్నాయి. ప్రభుత్వం నుంచి ఇసుక కొరత లేకుండా, సిమెంట్, ఇటుకలు సరసమైన ధరల్లో నాణ్యమైనవి అందేలా చర్యలు తీసుకుంటే ఈ ఇళ్ల నిర్మాణం వేగవంతంగా సాగుతుందని, లేదంటే నిర్మాణంలో జాప్యం.. పథకం అమలుకు భారంగా మారుతుందని లబ్ధిదారులు పేర్కొంటున్నారు.

# ఓటింగ్ నమోదు శాతం పెంచాలి

**బొమ్మలరామారం, నవభూమి:-** ఓటింగ్ నమోదు శా తం పెంచాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన బూత్ స్థాయి అధికారుల శిక్షణ కార్యక్రమంలో ఆయన మా ట్లాడారు. 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరికి ఓటు నమోదు చేసుకునే విధంగా గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. రాజకీయ ఒత్తిళ్ల కు లోనుకాకుండా బోగస్ ఓటర్లను గుర్తించి తొలగించాలన్నారు. స్థానికంగా నివాసం ఉండే ప్రతీఒక్కరికి ఓటుహక్కు కల్పించాలన్నా రు.గ్రామీణ ప్రాంతాల్లో ఆడపిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలకు ఓటుహక్కు నమోదు చేయించడంలో నిర్లక్ష్యంగా ఉంటున్నారని, అ లాంటి వారికి ఓటుహక్కుపై అవగాహన కల్పించి జాబితాలో నమో దు చేసుకునే విధంగా చూడాలన్నారు. అవసరమైతే పదో తరగతి పూర్తయిన విద్యార్థుల జాబితాను ఆయా పాఠశాలల నుంచి తీసుకొ ని వారి పుట్టిన రోజు ఆధారంగా ఓటు నమోదు చేయాలన్నారు. గతంలో జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఆలేరు నియోజకవర్గంలో 90శాతంపైగా పోలింగ్ జరిగిందని, అదే మాదిరిగానే స్థానిక ఎన్నికల్లో కూడా పోలింగ్ శాతాన్ని పెంచే విధంగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, మాస్టర్ ట్రైనర్స్ ఉపాధ్యాయులు, పోలింగ్ బూత్‌స్థాయి అధికారులు పాల్గొన్నారు.పెండింగ్ లేకుండా చూడాలి..రాజాపేట: భూభారతి దరఖాస్తుల పెండింగ్ లేకుండా చూడాల ని అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. రాజాపేట తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. రిజిస్ట్రేషన్లు, ఇందిరమ్మ ఇళ్లు, భూభారతి దరఖాస్తుల వివరాలను తహసీల్దార్ అనితను అడిగి తెలుసుకున్నారు.వివిధ పనుల పై కార్యాలయానికి వచ్చిన వారి సమస్యలను తెలుసుకున్నారు. అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించిపలు సూచనలు చేశారు. అనంతరం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. వంటశాల, డైనింగ్, స్టోర్ రూంలను, పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మెనూను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయనవెంట ఆర్ఐ రమేష్, వైస్ ప్రిన్సిపాల్ వేణుప్రసాద్ ఉన్నారు.




## బీఆర్ఎస్ నుంచి బిజెపి పార్టీలో చేరిన యువకులు



**మహాముత్తారం జూలై 5 నవభూమి:** మహాముత్తారం మండలం యామనపల్లి గ్రామానికి చెందిన యువకులు బీఆర్ఎస్ పార్టీ నుండి బిజెపి పార్టీలో చేరారు. వారికి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ బిజెపి పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. బిజెపి మండల అధ్యక్షులు మేడిపల్లి పూర్ణచందర్, రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరారు. బిజెపి పార్టీలో చేరిన వారిలో రత్నం లక్ష్మణస్వామి, లక్ష్మీరాజు, రఘు, తిరుపతి, తరుణ్, విష్ణు శేఖర్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో యామనపల్లి మాజీ సర్పంచ్ కల్వచర్ల రాజు, రఫీ డాక్టర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిటీ ఎన్నిక



**మహాముత్తారం జులై05 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ శాఖ అధ్యక్షునిగా మంతెన శివకుమార్, ఉపాధ్యక్షునిగా రామిళ్ళ వంశీ, పంగ రవితేజ, ప్రధాన కార్యదర్శిగా గంధం వెంకటయ్య, సహాయ కార్యదర్శి రేణిగుంట్ల రజిని, కోశాధికారి రామిల్ల సురేష్, కార్యవర్గ సభ్యులుగా పంగ సురేష్, తదితరులు ఎన్నికయ్యారు.

## ముస్త్యాల జిపికి నిధులు మంజూరు

### మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపిన రామగిరి లావణ్య



**రామగిరి జులై 05 నవభూమి న్యూస్:** రామగిరి మండలం ముస్త్యాల గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి 20 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు లు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తమ గ్రామానికి మరిన్ని అంతర్గత రోడ్లకు నిధులు కేటాయించాలని మంత్రి శ్రీధర్ బాబును కోరారు. మంత్రి శ్రీధర్ బాబు హయాంలో మంథని నియోజక వర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని వారు అన్నారు. మంథని నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత కేవలం శ్రీధర్ బాబు మాత్రమేనని స్పష్టం చేశారు.

## బదిలీ పై వెళుతున్న అధికారికి ఆత్మీయ సన్మానం



**రామగిరి జులై 05 నవభూమి న్యూస్:** శనివారం జియం కార్యాలయంనందు ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా లో సీనియర్ ఫారెస్ట్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న బి.కళ్యాణ్ మణుగూరు ఏరియాకు బదిలీపై వెళుతున్న సందర్భంగా రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, ఇతర అధికారులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జి.యం లు మాట్లాడుతూ ఏరియాలో సీనియర్ ఫారెస్ట్ ఆఫీసర్ గా పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న బి. కళ్యాణ్ రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో వారు అందించిన సేవలు మరువలేనివని, విధి నిర్వహణలో నీతితో, అంకితభావంతో పనిచేసి అందరి మన్ననలు పొందారని, ముమ్ముందు అదే పనితీరు కనబరిచి మంచి పేరు సంపాదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్వోటు జియం యం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, విభాగాధిపతులు కాశీ విశ్వేశ్వర రావు, చంద్రశేఖర్, సుదర్శనం, జనార్ధనరెడ్డి, ఐలయ్య, రాజేశ్వరి, షబ్బిరుద్దీన్, నాగేశ్వర రావు, ఉదయ భాస్కర్, చంద్రశేఖర్ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి వేటలో..

**సిరిసిల్ల నవభూమి:-** ఉపాధి వేటలో వందల కిలో మీటర్లు దాటుకుంటూ వివిధ రాష్ట్రాల నుంచి కూలీలు వ్యవసాయ పనుల కోసం రాజన్న సిరిసిల్ల జిల్లాకు వలస వస్తున్నారు. వర్షాలు ఆలస్యమైనా వ్యవసాయ బావులు, బోరు బావుల్లో నీళ్లు ఉన్నచోట నాట్లు మొదలయ్యాయి. నాలుగు రోజులగా వర్షాలు పడుతుండటంతో నాట్లు పెరిగి వలస కూలీలకు చేతినిండా పనులు ఉన్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాకు ప్రతి ఏటా వరి నాట్లు, పత్తిలో కలుపు తీయడం వంటి పనులకు ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్, బీహార్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఝార?ండ్ రాష్ట్రాల నుంచి దాదాపుగా వెయ్యి మంది వరకు కూలీలు వలస వచ్చారు. జిల్లాలో 2.43 లక్షల ఎకరాల్లో ఖరీఫ్ సాగుకు రైతులు సిద్ధమయ్యారు. ఇందులో ప్రధానంగా వరి సాగు 1.84 లక్షల ఎకరాలు, పత్తి 49760 ఎకరాలు వేసుకుంటున్నారు ఇందులో వరి నాట్లు జిల్లాలో ఇప్పటికీ మొదలు కాలేదు. పత్తి విత్తనాలు 30 వేల ఎకరాల్లో వెసుకున్నారు. జిల్లాలో వరి సాగు పెరిగినా కూలీల కొరతను రైతులు ఎదుర్కొంటున్నారు. ఇదే సమయంలో ఆరు రాష్ట్రాల నుంచి జిల్లాకు వ్యవసాయ పనుల కోసం రావడంతో రైతులకు సాగు ఇబ్బందులు తొలగిపోతున్నాయి. గడిచిన సీజన్‌లలో కూడా వలస కూలీలతోనే సాగు చేసుకున్న రైతులు ప్రస్తుత ఖరీఫ్‌లో కూడా వలస కూలీలతోనే పనులు చేయించుకుంటున్నారు.



## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేద్దాం

**రామగిరి జులై 05 నవభూమి న్యూస్:** ఆర్జీ 3 ఏరియా లోనీ ఓసిపి టు లోనీ సి ఫైవ్ కంపెనీలో సింగరేణి యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో జులై 9 వ తేదీన జరగబోయే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయుటలో భాగంగా కాంట్రాక్ట్ కార్మికులతో శనివారం మీటింగ్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జేఏసీ కన్వీనర్, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వైవి రావు, టీబీజీకేఎస్ ఆర్ జి త్రీ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి సాంబయ్య, సిఐటియు కుమార్ లు హాజరు కావడం జరిగింది . అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు రద్దు కోసం చేస్తున్న పోరాటంలో కాంట్రాక్ట్ కార్మికులు కూడా కలిసి రావాలని సమ్మె డిమాండ్ లలో కాంట్రాక్ట్ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారము కనీస వేతనం 26000 ఉంటూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనీ ఉందనే విషయాన్ని గమనించి, పోరాటంలో కలిసి రావాలని పిలుపునిచ్చారు. సింగరేణి కార్మిక యూనియన్ జేఏసీ తరుపున కేంద్ర ప్రభుత్వాన్ని కార్మికులకు అన్యాయం చేసే లేబర్ కోడ్ లని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.ఇలా మరెన్నో కార్మికుల హక్కులు కాల రాస్తున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా జులై 9 వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులందరూ పాల్గొనాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిఎం కమిటీ మెంబర్ సత్రం సమ్మయ్య, పిట్ సెక్రటరీ రామిండ్ల మనోహర్, బుద్దే సదానందం, కోలా అనిల్, అడ్డూరి రాజయ్య మరియు జేఏసీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**చేగుంట జూలై 6 నవభూమి:** దుబ్బాక నియోజకవర్గం చేగుంట మండలం మక్కారాజ్పేపేట్ గ్రామంలో జింక రవి మరణించిన విషయం తెలుసుకొని పార్టీ మండల యువజన నాయకుడు ఎం డి హాశం మొహియుద్దీన్ జునేద్ వారి కుటుంబానికి పరామర్శించి ప్రగడ సానుభూతి తెలుపుతూ 5000/- రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రవి కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు వారితో పాటు గ్రామ పెద్దలు మరియు మాజీ వార్డ్ సభ్యులు యువకులు పాల్గొన్నారు.

## నేటి టీడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ సమావేశాన్ని విజయవంతం చేయండి

### టిడబ్లుజెఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు హామీదుద్దీన్




**మిర్యాలగూడ నవభూమి:-** మిర్యాలగూడ పట్టణంలోని ఐఎంఏ భవనంలో ఆదివారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా గౌరవ అధ్యక్షుడు ఖాజా హామీదొద్దీన్ కోరారు. శనివారం ఐఎంఏ భవనంలో సమావేశ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న ఫెడరేషన్ భవిష్యత్ కార్యాచరణపై నిర్వహిస్తున్న కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, డీఎస్పీ కె.రాజశేఖర్రాజు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. సమావేశానికి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో టీడబ్ల్యూ జేఎఫ్ జిల్లా అధ్యక్షుడు అయూబ్, స్టేట్ కౌన్సిల్ సభ్యుడు గుండెపురి వెంకన్న, సెంట్రల్ కౌన్సిల్ సభ్యుడు గుండా మహేష్, నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు మంద సైదులు, గద్దల జయరాజు, సీనియర్ పాత్రికేయులు, నాజీముద్దీన్, కందుల రాంప్రసాద్, నాగేందర్, నక్క శ్రీనివాస్, శ్యామ్, కొండలు, శివ పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవాలి



**ఆసిఫాబాద్ నవభూమి:-** అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇళ్లను నిబంధనల ప్రకారం నిర్మించుకోవాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి సూచించారు. గురువారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం గోవిందాపూర్ గ్రామంలో పర్యటించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పకథం ద్వారా అర్హులైన నిరుపేదలకు గూడు కల్పిస్తుందని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంటిని నిర్మించుకునే విధంగా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని బేసిమెంట్ స్థాయి వరకు పూర్తయిన నిర్మాణాలకు సంబంధిత బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను తర్వరగా చేయాలని సూచించారు. అనంతరం గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న బోజనం నాణ్యత, వంట పాత్రలను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో కూడిన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందని తెలిపారు. ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సదరం శిబిరాన్ని సందర్శించి దివ్యాంగులకు అందిస్తున్న సేవలు, శిబిరం నిర్వహణ తీరును పరిశీలించారు. సదరం శిబిరానికి హాజరైన వారికి అవసరమైన పరీక్షలు నిర్వహించి పారదర్శకంగా ధ్రువపత్రాలు జారీచేయాలని ఆదేశించారు. ఆయన వెంట సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

## గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి



**ఇబ్రహీంపట్నం, నవభూమి:-** గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాల నివారణ లక్ష్యంగా పనిచేయాలని, విజిబుల్ పోలింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, పరిధిలోని గ్రామాలను తరచూ సందర్శించాలని సూచించారు. త్వరలో స్థానికసంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందున సిబ్బంది శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సైబర్ నేరాల నివారణపై యువతను చైతన్య పరచాలని సూచించారు. తనిఖీలో భాగంగా పోలీస్‌స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దరఖాస్తులో ఉన్న కేసులను పరిశీలించి తనిఖీ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు బాగుందన్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో డీఎస్పీ రాములు, మెట్‌పల్లి సీఐ అనిల్‌కుమార్, ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్, ఎస్సైలు శ్రీకాంత్, రాజు, నవీన్, రాజు నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

# 'ఉపాధి'కి యుక్తధార

**యాదాద్రి నవభూమి:-** ఉపాధి హామీ పథకాన్ని మరింత పారదర్శకంగా అమలు చేసేందుకు ప్రభుత్వం సన్నాహా లు చేస్తోంది. సాంకేతికతను జోడించి ఎలాంటి అక్రమాలకు తావులేకుండా చర్యలు తీసుకుంటోంది. ఈ పథకం కింద జరుగుతోన్న పనుల న్నీ కూడా ప్రజలకు అందుబాటులో ఉండేలా తగిన ఏర్పాట్లు చేస్తోంది. ఉపాధి కింద చేప ట్టే పనుల్లో ఎలాంటి అవకతవలకు చోటులేకుండా ప్రత్యేకంగా యాప్ ను రూపొందించింది. ఇకనుంచి ఈ పథకం కింద శాటిలైట్ ఆధారంగా పనులను గుర్తించనున్నారు. దీని ఆధారంగా పనుల మంజూరుతోపా టు కూలీల వివరాలు, ఇందుకు అయిన ఖర్చు కు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిబంధనలు ఎప్పటికప్పటికీ మారుతున్నా, అవకతవకలు జరుగుతూనే ఉన్నాయన్న ఆరోపణలున్నాయి. అక్రమాలను నివారించేందు కు పనుల వివరాలను యాప్‌లో నిక్షిప్తం చేసేలా ప్రభుత్వం చర్యలు చేట్టింది. రాష్ట్రవ్యాప్తంగా బ్యాచ్‌లుగా విభజించి సాంకేతిక సిబ్బందికి వారం రోజులపాటు శిక్షణ ఇస్తున్నారు. 'భువన్' యాప్ వివిధ రకాల పనుల వివరాలు నమోదు చేస్తుండగా, అదే యాప్ లో నూతనంగా 'యుక్తధార'లో పనుల వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది. జిల్లాలో మొత్తం 17 మండలాలు 428 గ్రామపంచాయతీలు ఉండగా, వీటిలో ముందుగా మండలానికి ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసింది. జిల్లాలోని 17 గ్రామాల్లో ఈ యాప్ కింద పనులు చేపట్టేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నారు.శాటిలైట్ ద్వారా పనుల నమోదు ఉపాధి హామీ పథకంలో ఇప్పటివరకు కేవలం ప్రాంతం చూపి, పనులను భువన్ యాప్‌లో నమోదు చేసేవారు. పనులు పూర్తి చేసిన తర్వాత వివరాలను నమోదు చేస్తే సరిపోయేది. చేసిన పనుల వివరాలను ఆ ప్రాంతంలో ఎక్కడి నుంచైనా నమోదు చేసినా ఇబ్బంది ఉండేది కాదు. ఈ సంవత్సరంలో పనిచేస్తే మరో ఏడాది సామాజిక తనిఖీ అనంతరం మళ్లీ అక్కడ పనిచేసినా యాప్‌లో తీసుకునేది. ప్రస్తుతం పనులు చేసే వివరాలను ముందుగానే శాట్‌లైట్ ద్వారా యుక్తధార యాప్ నమోదు చేయాల్సిఉంటుంది. రోజువారీగా పనుల వద్దకు వెళ్లి నమోదు చేయాల్సి ఉంటుంది. ఈ సంవత్సరం చేసిన పని మరో సంవత్సరంలో చేస్తే యాప్ అంగీకరించదు. దీంతో పనుల్లో పారదర్శకతతోపాటు పనుల వివరాలు ప్రజలకు అందుబాటులో ఉండనున్నాయి. పనులు, కూలీల వివరాలు, ఎంత వ్యయం చేశారన్న వివరాలు యాప్ ద్వారా తెలుసుకునే వీలుంటుంది.ఈసీ, టీఏలకు శిక్షణ షురూ..ప్రస్తుతం మండలంలోని సాంకేతికసలహాదారు(ఈసీ), సాంకేతిక సహాయకుడు(టీఏ)లకు శిక్షణ ఇస్తున్నారు. జిల్లాలో మూడు ఈసీ పోస్టులు, 12 మంది టీఏ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో పూర్తిస్థాయిలో ఈసీలు, టీఏలు లేకపోవడంతో ఇబ్బంది పడాల్సి వస్తుంది. ఖాళీగా ఉన్న పోస్టుల్లో పక్క మండలాల సిబ్బందికి అదనపు బాధ్యతలు అప్పగించి పనులు చేయిస్తున్నారు.



నూతనంగా ఏర్పడిన పంచాయతీలకు టీఏను నియమించలేదు. దీంతో ప్రస్తుతం ఉన్నవారితోనే చేపడుతున్నారు. గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులు 90శాతం ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్నారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 7.66లక్షల జాబ్‌కార్డులు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 7.66లక్షల జాబ్‌కార్డులు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 1.43లక్షల జాబ్ కార్డులు ఉండగా, 2.63లక్షల మంది కూలీలు ఉన్నారు. పనిచేసే (యాక్టివ్) కూలీలు 1.29లక్షల మంది ఉన్నారు. నల్లగొండ జిల్లాలో 3.60లక్షల జాబ్ కార్డులుండగా, 7.66 లక్షల మంది కూలీలు ఉన్నారు. పనిచేసే వారు 2.22 లక్షల మంది ఉన్నారు. సూర్యాపేట జిల్లాలో 2.63లక్షల జాబ్ కార్డులుండగా, 5.69లక్షల మంది కూలీలు ఉన్నారు. పనిచేసే కూలీలు 1.99లక్షల మంది ఉన్నారు. 2025-26 సంవత్సరంలో చేపట్టబోయే పనులపై అధికారులు కార్యాచరణ రూపొందించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 32,33,056 పనిదినాలకు కూలీలకు దాదాపు రూ.96,99,16,800 బడ్జెట్‌ను రూపకల్పన చేశారు. అయితే సామగ్రికి సంబంధించిన నిధులు అదనంగా ఉంటాయి. గ్రామాల్లో గుర్తించిన పనులను చేపట్టేందుకు అవసరమయ్యే నిధులపై అధికారులు గ్రామాలవారీగా ప్రణాళికలు రూపొందించారు. ఉపాధి హామీ పథకం కింద సీసీరోడ్లు, మెటల్‌రోడ్లు వేసేందుకు ప్రణాళికను రూపొందిస్తున్నారు.'యుక్తధార' యాప్‌పై శిక్షణ ఇస్తున్నాం: నాగిరెడ్డి, డీఆర్డీవో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పారదర్శకంగా అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోం ది. ఈ పథకాన్ని ఇప్పటికే భువన్ యాప్ ద్వారా పనులు, కూలీ ల వివరాలు నమోదు చేస్తున్నా రు. అయితే శాటిలైట్ ఆధారంగా పనులు చేపట్టేలా ప్రభుత్వం యుక్తధారయాపను రూపొందించింది. ఇకనుంచి ఈ యాప్‌ద్వారా పనుల గుర్తింపుతోపాటు వివరాలు నమోదు చేసేందుకు ఉపాధి హామీ సిబ్బందికి శిక్షణ ఇస్తున్నాం. 2025-26 ఆర్థిక సంవత్సరానికి కూలీలకు ఉపాధి కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.గ్రామాలవారీగా చేపట్టనున్న పనులపై గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, ఇతర శాఖల అధికారుల సమన్వయంతో పనులను గుర్తిస్తున్నాం.

# బాలల హక్కులను కాపాడాలి

**భువనగిరి నవభూమి:-** బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేసి, బాలల హక్కులను కాపాడాలని అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) భాస్కర్‌రావు అన్నారు. కలెక్టరేట్‌లో గురువారం ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం అమలుపై పోలీసు శాఖ, విద్య, వైద్యం, మహిళా శిశు సంక్షేమ, కార్మిక శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో బడికి రాని పిల్లలు, మధ్యలో బడి మానేసిన పిల్లలను గుర్తించి, పాఠశాలలో తిరిగి చేర్పించాలన్నారు. 14 ఏళ్లలోపు బాలలు కార్మికులుగా పని చేస్తున్నట్లు గుర్తిస్తే యజమానులపై కేసులు నమోదుచేస్తామన్నారు. ఆపరేషన్ ముస్కాన్ బృందం, కార్మిక శాఖ అధికారులతో కలిసి కంపెనీలు, దుకాణాలు, నిర్మాణ ప్రాంతాలను ఆకస్మికంగా తనిఖీ చేసి బాల కార్మికులను గుర్తించాలన్నారు. అనంతరం చైల్డ్ హెల్ప్‌లైన్ లోగోను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమాధికారి నర్సింహారావు, ఆర్డీవో ఎం.కృష్ణారెడ్డి, భువనగిరి రూరల్ సీఐ చంద్రబాబు, డీఈవో సత్యనారాయణ, డిప్యూటీ డీఎంహెచ్‌వో యశోద, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ అరుణ, బాల రక్షా కోఆర్డినేటర్ అనంతలక్ష్మి, సీడీపీవోలు పాల్గొన్నారు.మౌలిక వసతులు కల్పించాలి ప్రత్యేక అవసరాలుగల పిల్లలకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అన్నారు. కలెక్టరేట్‌లో భవిత కేంద్రాలు, కస్తుర్బా విద్యాలయాల వసతులపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాలయాల్లో ప్రత్యేక అధికారుల భాగస్వామ్యంతో అవసరమైన



మరమ్మతు పనులు చేపట్టాలన్నారు. సమావేశంలో విద్యాశాఖ ఏడీ ఎన్.ప్రశాంత్‌రెడ్డి, ఈడబ్ల్యూఐడీసీ ఈఈ శైలజ, డీఈఈ శివకుమార్, ఏఈలు, విద్యాశాఖ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.ప్రజలకు అందుబాటులో ఉండాలి ఆలేరు: వార్డు ఆఫీసర్లు ప్రజలకు అందుబాటు లో ఉండాలని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అన్నా రు. 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆలేరు మునిసిపల్ కార్యాలయంలో వార్డు అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మా ట్లాడారు. పట్టణ ప్రజలకు ఇబ్బందులు కలగకుం డా చూడాలన్నారు. అనంతరం వనమహోత్సవంలో భాగంగా స్థానిక మునిసిపల్ కార్యాలయ సమీపం లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాస్, మేనేజర్ జగన్‌మోహన్ పాల్గొన్నారు.

# పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

**తుర్కపల్లి, నవభూమి:-** కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో పేదలకు పలు అభివృ ద్ధి, సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ముందుకు పోతున్నామని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. గురువారం మండలంలో సుడిగా లి పర్యటన చేపట్టి సూక్యతండ(పెద్దతండ), బాబు ల్ నాయక్ తండ, ధర్మారం, ముల్కలపల్లి గ్రామా ల్లో అంగన్‌వాడీ కేంద్రాలకు, బీల్యానాయక్ తండలో ఎస్టీ కమ్యూనిటీ, దత్తాయపల్లిలో గౌడ కమ్యూనిటీ హాల్, మల్కాపూర్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించా రు. గుజ్జవానికుంటలో నూతన పంచాయతీ భవన నిర్మాణాలకు శంకుస్థాపనచేసి మాట్లాడారు. కాం గ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే పేద ప్రజల అభివృద్ధే ధ్యేయంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు.

ఆలేరు నియోజకవర్గంలో కుల భవనాలకు అధిక ప్రాధాన్యమిస్తూ సీడీపీ నిధులను మంజూరుచేసి భవన నిర్మాణాల కు శంకుస్థాపన చేస్తున్నట్లు తెలిపారు. సీఎం రే వంత్‌రెడ్డి, మంత్రుల సహకారంతో ఆలేరును అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. దేశంలోనే పేదలకు సన్న బి య్యం ఇస్తున్న చరిత్ర కాంగ్రెసదేనన్నారు. అర్హులైన పేదలందరికీ సొంతంటి కలను నెరవేరుస్తూ నూత న రేషన్ కార్డులను మంజూరు చేస్తున్నామన్నారు.

జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమంలో భా గంగా ఈ నెల 4న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా బీల్యానాయక్ తండనుంచి కర్షలగడ్డ వరకు చేపడుతున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. మండలంలోని బాబుల్‌నాయక్‌తండ, ధర్మారం ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించారు. తుర్కపల్లి మండలం దత్తాయపల్లిలో గౌడసంఘం కమ్యూనిటీహాల్ శంకుస్థాపన సందర్భంగా కల్లు తాగి, కాసేపు గీత కార్మికులతో ముచ్చటించారు. కార్యక్రమంలో తహసీల్దార్ దేశ్యానాయక్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఆలే రు మార్కెట్ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి, నార్ముల్ మదర్ డెయిరీ చైర్మన్ గుడిపాటి మ? దుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధనావతు శంకర్‌నాయక్, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్‌రెడ్డి, ఎరుకల వెంకటేశ్‌గౌడ్, మాజీ ఎంపీటీసీలు ధనావతు మోహన్‌బాబు, కా నుగంటి శ్రీనివాస్ యాదవ్, ఏఎంసీ డైరెక్టర్ పట్టునాయక్, నాయకులు ధనావతు భాస్కర్‌నాయక్, వెంకన్న, బోరెడ్డి హన్మంతరెడ్డి, భూక్య రాజారాం నాయక్, దేవరుప్పల అయిలయ్య పాల్గొన్నారు.



## విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి



**ఆసిఫాబాద్ నవభూమి:-** ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే సూచించారు. గురువారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం బాబాపూర్ గ్రామంలోని తెలంగాణ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలను జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి నదీం అహ్మద్‌తో కలిసి వంటశాల, నిత్యావసర సరుకుల నాణ్యత, బియ్యం నిల్వలు, వండిన ఆహారాన్ని, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, వంట సరుకులను క్రమపద్ధతిలో అమర్చుకొని వంటలు వినియోగించాలని తెలిపారు. ప్రతిరోజు మెనూ ప్రకారం విద్యార్థినులకు పోషకాహారం అందించాలని, విద్యార్థినులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. గురుకుల పాఠశాల భవనం, ఆవరణ పరిశుభ్రంగా ఉండే విధంగా పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారికి అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని సూచించారు. తరగతిలో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారించాలని ఆదేశించారు. అనంతరం ఉపాధ్యాయులు, అధికారులు, విద్యార్థులతో కలిసి వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. పాఠశాల ఆవరణలోని ఖాళీస్థలాల్లో పండ్ల మొక్కలు, పూల మొక్కలు నాటి సంరక్షించాలని, బెండకాయ, వంకాయ, బీరకాయ, టమాట ఇతర మొక్కలు నాటాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

## గురుకులాల్లో ఫోన్‌మిత్ర

**సూర్యాపేట నవభూమి:-** వివిధ సంక్షేమశాఖలకు చెందిన గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులు ఇంటిమీద బెంగతో కొంతమేర ఇబ్బందులు పడుతుంటారు. మరికొందరు తల్లిదండ్రులతో ఉన్న అనుబంధం కారణంగా వారితో మాట్లాడలేక, వారిని విడిచి ఉండలేక ఇంటిదారి పడుతుంటారు. కొంత మంది కళాశాలల్లో ఒంటరితనాన్ని భరించలేక, తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను కలిసే అవకాశం లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు ఉన్నాయి. ఇలాంటి వాటిని దృష్టిలో పెట్టుకుని ఫోన్‌మిత్ర కార్యక్రమానికి ఎస్సీ గురుకుల విద్యాసంస్థల్లో శ్రీకారం చు ట్టారు. దీంతో విద్యార్థుల్లో భయం పోగొట్టడం, ఇంటిపైన బెంగ నుంచి విముక్తి క ల్పించనున్నారు. అందుకోసం యాక్సిస్ బ్యాంకుతో ప్రభుత్వం ఒప్పందం చేసుకో గా, గురుకుల కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య ప్రకారం ఫోన్లు ఏర్పాటు చేశారు.ఎస్సీ గురుకుల కళాశాలల్లో ఫోన్‌మిత్ర పథకాన్ని ఈ ఏడాది విద్యాసంవత్సరం ప్రారంభం నుంచి అమలు చేస్తున్నారు. రాష్ట్రంలో మొదటగా హైదరాబాద్‌లోని గౌలిదొడ్డి గురుకులంలో ఏర్పాటు చేయగా, సత్ఫలితాలు ఇవ్వడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేశారు. అందులో భాగంగా సూర్యాపేట జిల్లాలోని ఎనిమిది తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల్లో 'ఫోన్‌మిత్ర' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ఒక్కో గురుకుల కళాశాలలో 640 మంది విద్యార్థులు ఉన్నారు. సూర్యాపేట జిల్లాలో ఐదు బాలికల, మూడు బాలుర ఎస్సీ గురుకులాలు ఉండగా, ఈ గురుకులాల్లో మొత్తం 5వేల మందికిపైగా విద్యార్థులు వివిధ తరగతుల్లో విద్యనభ్యసిస్తున్నారు.స్మార్ట్‌కార్డ్‌లో ముందుగానే ఫోన్ నెంబర్లు గురుకుల కళాశాలల్లో విద్యనభ్యసించే ప్రతీ విద్యార్థికి ఒక స్మార్ట్‌కార్డ్ అందించారు. అందులో ముందుగానే విద్యార్థి తల్లిదండ్రు ల్లో ఎవరిదైనా ఒకరి ఫోన్ నెంబరుతో పాటు గురుకులాల సొసైటీ రాష్ట్ర కార్యదర్శి నెంబర్‌ను ముందుగానే ఫీడ్ చేశారు. విద్యార్థులు స్మార్ట్‌కార్డ్ ద్వారా వారి తల్లిదండ్రులతో మాట్లాడే అవకా శం ఉంటుంది. ఫోన్లు చేసినందుకు అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుంది. గురుకులాల్లోని ప్రతీ 100మంది విద్యార్థులకు ఒక ఫోన్ చొప్పున ఏర్పాటు చేశారు. విద్యార్థులు ప్రతీ రోజు వారికి అవసరం అనుకుంటే సాయం త్రం కళాశాల తరగతులు ముగిసిన అనంతరం 4.30 నుంచి రాత్రి 7గంటల వరకు వారి తల్లిదండ్రులకు ఫోన్ చేసుకునే అవకాశం ఉంది. గతంలో క్లాస్‌టీచర్ (హౌస్ పేరెంట్ టీచర్) ఫోన్ ద్వారా మాత్రమే ఎప్పుడో ఒకసారి అత్యవసరం అనుకుంటే మాత్రమే ఫోన్ సదుపాయం ఉండేది. ఇప్పుడు ప్రతీ రోజు మాట్లాడుకునే అవకాశం కల్పించారు. అదే విధంగా కళాశాలల్లో ఏమైనా సమస్యలు ఉన్నా వెంటనే గురుకులాల రాష్ట్ర కార్యదర్శికి కూడా ఫోన్‌లో విషయాలను తెలిపే అవకాశం కల్పించారు.

## మిల్లుల్లో తనిఖీలు



**జగిత్యాల, నవభూమి:-** సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) బకాయిలపై ప్రభుత్వం చర్యలకు పూనుకుంటోంది. గతంలో ఆయా సీజన్ల ధాన్యాన్ని పక్కదారి పట్టించి సకాలంలో బియ్యం అందించని రైస్ మిల్లర్లపై క్రిమినల్ కేసులు, ఆర్‌ఆర్ చట్టాలు నమోదు చేశారు. తాజాగా 2024-25 వానాకాలం సీజన్‌కు సంబంధించి ధాన్యం నిల్వలు ఉన్నాయా...? లేవా..? అని ఎఫ్‌సీఐ (ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా), పౌరసరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మిల్లులను సంయుక్తంగా తనిఖీలు చేస్తున్నారు. ఈనెల 6వ తేదీలోపే తనిఖీలు చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. దీంతో జిల్లాలో గత వానాకాలం సీజన్ మిల్లింగ్ చేయని ధాన్యం కేటాయించిన మేరకు నిల్వలు ఉన్నాయా? లేవా..? అని అధికారులు తేల్చనున్నారు. జిల్లాలోని సుమారు 90కి పైగా మిల్లుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారుల సంయుక్త ఆధ్వర్యంలో తనిఖీలు జరుగుతున్నాయి. జిల్లాలో ఈనెల 2వ తేదీ నుంచి తనిఖీలు ప్రారంభించాల్సి ఉండగా పరిశీలనకు బృందాలు సిద్ధం కాకపోవడంతో ఈనెల 3వ తేదీ నుంచి తనిఖీలు చేపట్టినట్లు సమాచారం. కొంతమంది మిల్లర్లు నాణ్యమైన బియ్యాన్ని పక్కదారి పట్టించి అమ్ముకున్నారనే ఆరోపణలున్నాయి. ఈక్రమంలో క్షుణ్ణంగా పరిశీలిస్తే ఆ సీజన్ ధాన్యం అవకతవకలు బయటపడే అవకాశం ఉంది.